# చేదువిషం జీవఫలం

'అరవింద'



**జీవితం కోసం కొన్ని విలువల్ని నిలుపుకోవాలి. కానీ విలువలకోసం జీవితాన్ని బలిచేయకూడదు. విలువలు కాలంతో పరిణామం చెందేవి కనుక ఈ సత్యం తెలుసుకునేటప్పటికి జీవితం మళ్ళీ చేదువిషం జీవఫలంగా మిగిలింది.**

"నిర్మలని మేనేజర్‌గారు పిలుస్తున్నారు" ప్యూన్ వచ్చి చెప్పాడు.

మేనేజర్‌గారి గదిలోకి వెళ్ళాను నన్ను చూసి ఆయన నవ్వారు.

"కేశవరావ్‌గారు ఫోన్ చేశారు" అన్నారు.

రిసీవర్ అందుకుంటుంటే చేతులు వణికాయి గొంతులోంచి మాట రాదేమో అనిపించింది.

"హలో. నేను నిర్మలని" అన్నాను.

"నేనూ కేశవరావ్‌ని. మాట్లాడుతున్నాను" అన్నారు.

"ఆ...." అన్నాను.

"నువ్వే చెప్పాలి. నీ నిర్ణయం" అన్నారు ఆయన మళ్ళీ అర నిమిషం నిశ్శబ్దం.

"ఒప్పుకుంటున్నాను" అన్నాను.

"థేంక్స్ నిర్మలా. ఏర్పాట్లు చేస్తాను మీ అన్నయ్యతో మాట్లాడతాను తిరపతి వెడదామనుకుంటున్నాను. మీ ఇంటికి వస్తాను మాట్లాడటానికి. వుంటాను."

రిసీవర్ పెట్టేశాను.

"కంగ్రాచ్యులేషన్స్" అన్నారు మేనేజరుగారు.

"థ్యాంక్స్" అన్నాను చప్పున. అప్పుడే ఆయన్ని అక్కడ గుర్తించినట్లు.

గుండె అంత తీవ్రంగా కొట్టుకోకుండా అదిమి పెట్టాలనిపించింది.

వెళ్ళి నా సీట్లో కూచున్నాను. అప్పటి దాకా ఉన్న నిబ్బరం ఏమైపోయిందో.

'ఒప్పుకోవలసింది కాదు. నువ్వు తప్పు చేశావు' అని ఎవరో అంటున్నట్లుగా వినిపించింది. పని చెయ్యటానికి ప్రయత్నిస్తున్నాను కాని చెయ్యలేకపోతున్నాను.

మనసుకు అన్ని గొంతులుంటాయని, అది విరాట్స్వరూపం ధరించి నన్ను మించి ఎదిగిపోయి నా గొంతు నిలా నులిమివెయ్యగలదనీ నాకు తెలియదు

ఆ హస్తాలు తప్పించుకోవాలని గిలగిలలాడుతున్నాను. ఆ గొంతుకలు వినలేకపోతున్నాను.

"నా ఇష్టం" అని ఎదురు తిరగాలనిపించినా ఒదగిపోతున్నాను.

ఆ యాతన భరిస్తూ మిగతా గంటలు గడిపి ఇంటికి బయలుదేరాను

* * *

ఒక అమ్మాయి వయసు ముప్పై రెండేళ్ళు. ఉద్యోగం చేస్తోంది. ఇంకా పెళ్ళి కాలేదు ఆ అమ్మాయిని చూసి ఎవరైనా ఏమనుకుంటారు? ఆ అమ్మాయి ఏదో తప్పుపని చేసున్నట్టు చూస్తారు. పెళ్ళి చేసుకోవటం ఆ అమ్మాయి చేతిలో నే ఉన్నట్లు. పెళ్ళికాకుండా ఉండటం ఘోరమైన అపరాధం అన్నట్లు. పోనీ ఎవరైనా ఏ సాయమైనా చెయ్యగలరా? కట్నాలు లేకుండా తప్పించగలరా? ఎక్కడ నుంచైనా కొంచెం అందం, ఇంకొంచెం అదృష్టం తెచ్చిపెట్టగలరా?

ఊహూ అది చేతకాదు. చూపుల బాకులు. మాటల బాణాలు విసరటం మాత్రమే చేతనవును పోనిలే పాపం వాళ్ళందరినీ అనటం ఎందుకు? తమ బతుకుల్లో నే తృప్తి లేక ఎదుటివారి జీవితాల్లో లోటుపాట్లు వెతికితీసి తృప్తిపడే అల్పజీవులు. వాళ్ళని క్షమించటం నాకు కష్టం కాదు నన్ను నేను క్షమించుకోలేకపోవటమే నా బలహీనత

నాకు ముప్ఫైరెండేళ్ళు స్టేట్‌బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాను నెలకి ఆరువందలు సంపాదిస్తున్నాను నేను అందవిహీనని కాదుకానీ ఎప్పుడూ ఎవరూ నాతో. 'నువ్వు బాగుంటావు నిర్మలా' అనలేదు.

అంటే నేను అంత బాగుండనని అర్ధం. చాలా మంది ఈ కోవలోకే వస్తారు.

కొన్నాళ్ళ క్రిందట ఏవో సంబంధాలు వచ్చాయి. కానీ, కట్నం బేరాలు కుదరక ఏ సంబంధమూ నిశ్చయంకాలేదు. నాకు పెళ్ళి కాలేదు.

నాలుగేళ్ళ నుంచి సంబంధాలు కూడా రావటం లేదు.

ఇంక నాకు పెళ్ళి కాదు అన్న నిర్ణయానికి వచ్చేశాను.

నా పెళ్ళి గురించి నే నింక దిగులు పడకూడదనుకున్నాను.

పెళ్ళి కాకపోవటం లోటుగా వున్నా దాన్నిగురించి పట్టించుకోవటంలేదు.

* * *

మూడు రోజుల క్రిందట మా మేనేజరే నన్ను పిలిచారు.

"కేశవరావ్‌గారు నీతో మాటాడాలంటున్నారు. ఇంకో గంటలో వస్తానన్నారు. సరే అని చెప్తాను" అన్నారు నా సమాధానం కోసం చూస్తూ.

ఎందుకో తెలీకపోయినా తల ఊపాను. ఆయన ఫోన్ అందుకున్నారు.

కేశవరావ్‌గారు మాకు దూరపు బంధువు. మా మేనేజర్‌కి స్నేహితుడు. మాకు చుట్టరికం ఉందని తెలిశాక మా మేనేజర్‌గారు వాళ్ళింట్లో వేడుకలకి నన్ను పిలిచేవారు. కేశవరావ్‌గారుకూడా నన్ను పలకరించి బాగా మాట్లాడతారు. కాని ఇప్పుడు ఆయనకి నాతో ఏంపనో ఎంత ఆలోచించినా నాకేమీ తోచలేదు. సరేలే. చెప్తారుకదా అనుకున్నాను.

ఒక గంట గడిచాక ఆయన వచ్చారు. మేనేజర్ గదిలోకి వెళ్ళారు. నాకు కబురు వచ్చింది. లోపలికి వెళ్ళాను. కూచోమన్నారు. కూచున్నాను. కాఫీలు వచ్చాయి. మా మేనేజర్‌గారు కాఫీ ముందుగా తాగేసి "ఇప్పుడే అట్లాగ వెళ్ళి వస్తాను." అని వెళ్ళిపోయారు.


కేశవరావ్‌గారు నావేపు చూసి చిన్నగా నవ్వారు. ఎందుకో ఆయన ఆకర్షణీయంగా కనిపించారు ఆయనకి నలభై ఏళ్ళు దాటాయి. ఇద్దరు పిల్లలున్నారు.

ఐనా ఈ కాలం యువకుల్లా చక్కగా డ్రెస్ చేసుకుంటారు. సరదాగా మాట్లాడతారు. ఒక పెద్ద కంపెనీలో ఇంజనీరు తగినట్లు హుందాగా వుంటారు. ఆయన నాతో ఏం మాట్లాడతారో. అని కుతూహలం రేగింది.

"ఈ విషయం ముందర నీతోనే మాట్లాడితే మంచిదనుకున్నాను. నువ్వు చదువుకున్నదానివి. జ్ఞానం కల మనిషివి. తొందరపడవని, అపార్థం చేసుకోవనీ, భావించి మాట్లాడుతున్నాను" అని చెప్పి ఆగారాయన.

ఆ మాటలు వింటూ ఆయన మొహంలోకే చూస్తున్నాను. కొంచెం కళ తప్పినట్లు అయింది ఆయన మొహం. సంకోచపడుతున్నా రనిపించింది.

"నీకు తెలుసు. నాకు ఇద్దరు పిల్లలున్నారు. భార వుంది. కానీ ఐదేళ్ళ నుంచీ పక్క దిగకుండా జబ్బుగా వుంటోంది. ఇన్నాళ్ళూ ఇంకో పెళ్ళి చేసుకోకుండా గడిపెయ్యగల ననుకున్నాను. కానీ, ఇంకా ఎన్నాళ్ళు బ్రతకాలో.... సుధకి ఇంక నయమవదని, ఎన్నాళ్ళు బతుకుతుందో తెలీదనీ చెప్పేశారు.




రాజమండ్రి లతా ఎంటర్‌ప్రైజెస్ వారి "మీకో స్వంత గ్రంథాలయ పథకం" కు ప్రారంభోత్సవం చేస్తున్న ప్రముఖ సాహితీ వేత్త శ్రీ ఆర్. ఎస్ సుదర్శనం

ఇప్పుడింక ఇల్లాలు లేకుండా జీవితం గడవదనిపిస్తోంది. సుధ కూడా నన్ను మళ్ళీ పెళ్ళి చేసుకోమంటోంది. కానీ మళ్ళీ పెళ్ళి చేసుకోవటం. భార్య బతికి వుండగా మాటలా? ఆ భార్య జబ్బుగా వున్నాసరే. ఎందుకూ పనికిరాకపోయినా సరే, ఆ మనిషిలో ప్రాణం వుండగా .... ఇటువంటి కష్టాలు ఎందుకు వస్తాయో తెలీదు.. ఏడాది నుంచీ మానసిక వేదనని అనుభవిస్తున్నాను. ఎంత గట్టిగా వుందామన్నా. సుధకి విడాకులు ఇవ్వలేను నేను. తను ప్రాణం పోయేదాకా నాదగ్గర ఉండాల్సిందే. ఆఖరి క్షణాలు నా దగ్గర గడపాలి. సుధకి ఆ తృప్తిని నేను ఇవ్వాలి. ఇంకోలా ప్రవర్తిస్తే నన్ను నేను క్షమించుకోలేను. ఈ రెండు సమస్యలకీ ఒకే జవాబు కావాలి. ఎలాగ? నిన్ను చూశాక నాలో ఆశ కలిగింది. నువ్వు సమర్థురాలివనిపించింది.

నీ దృష్టిలో ఇంకెవరూ లేకపోతే, నీ కిష్టమైతే నాకు ఇల్లాలుగా వుండాలని కోరుతున్నాను. నీకు ఏ లోటూ ఉండదు. చెయ్యను. నా భార్యగానే చెప్పుకుంటాను. కానీ సుధకి విడాకులు ఇవ్వను"

నాలో కందిరీగలు రేగినట్లు బయలుదేరిన ఆలోచనలని అదుపులో పెట్టుకుంటున్నాను. అయన మళ్ళీ నా వైపు చూశారు.

"నాకు నియమంగా ఉండటం అలవాటు ఇపం. ఎట్లాపడితే అట్లాగ, విచ్చలవిడిగా సుఖాలు వెతుక్కోవటం నా స్వభావానికి విరుద్ధం. ఐనా నాకు ఆనందం కావాలి. జీవితం చేతికందకుండా పోతుంటే ఎవరికైనా



## ఆనందమార్గం

### పేరడీకం

దేశమును ప్రేమించకన్నా
మంచిఅన్నది పెంచకన్నా
గట్టిమాటలు కట్టిపెట్టోయ్
ఒట్టిమేల్ తలపెట్టవోయ్.

★

ప్రశ్న : సిగరెట్లు మానేయడం ఎలా గురూ ?

జవాబు : సీతాకళ్యాణం చూడు.

★

ఒకడు : చలం రాసిన ప్రేమ వ్యవహారాలన్నీ నిజమేనంటావా?

ఇంకొకడు : అన్ని ప్రేమ వ్యవహారాల్లో ఇరుక్కున్నవాడికి రాయడానికి టైమేదీ-

* * *

ఆదివిష్ణు : కత్తిమీద సాము అంటే ఏమిటి గురూ?

సుబ్బరామయ్య : అసిధారా వ్రతం— ఓ ఫైవుందా?

* * *

ఆరుద్రగారూ ఆధునిక కవిత్వాన్ని లీడ్ చెయ్యడానికి గడ్డం అవసరమా ?

కరటకుడు : జంధ్యాల పాపయ్యశాస్త్రికి గడ్డం లేనప్పుడు గడ్డం అవసరమే.

ఏమండీ గిరీశానికి మీసాలున్నాయా ?

గురజాడ-పూటకూళ్ళమ్మనడుగు

### పరీక్ష

భార్య : అబ్బాయికి పుట్టిన రోజు బహుమతి అని నిన్న మీరు పగలని బొమ్మ కొని ఇచ్చారే అదే—''

భర్త : పగిలిపోయిందా?

భార్య : లేదు. అది ఉంచి మిగిలిన బొమ్మ లన్నీ పగలగొట్టేశాడు.

—జె. రాఘవేంద్రరావు, గుడివాడ

★

ఒకచోట బోర్డు ఇలా వ్రాసివుంది.

''చ్చిఆపిత్రిసుప''

ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తితో : అదేమిటి? బోర్డు అలా వ్రాసివుంది?

అతను : అదా; పిచ్చిఆసుపత్రి వాళ్లోని పేషంటుచేత వ్రాయించారా బోర్డు.

—ఎ. వి. ఎస్. ఎస్. ఎన్. మూర్తి

బాధేకదా. మూర్తి చెప్పాడు నీ గురించి ఏవో కారణాలవల్ల పెళ్ళికాలేదు.... కానీ అట్లాగ ఉండిపోవాలని నీకు ఉండదుకదా నీవంటే నాకు ఇష్టం గౌరవం కలిగాయి ఆలోచించుకో. ఆలోచించుకుని నీ సమాధానం చెప్పు. కానీ జవాబు సుముఖంగా వుంటుందనే ఎదురు చూస్తుంటాను" అని ఆయన మళ్ళీ నవ్వారు.

నేను నవ్వలేకపోయాను గానీ మనసు ప్రసన్నంగానే వుంది. నాకు కోపం, అసహ్యం వంటి చిరాకు కలగలేదు. పైగా మనసు దిగంతాలలో ఆశల మెరుపులు మెరుస్తున్నట్లుగా వుంది.

"వస్తాను" అని ఆయన వెళ్ళిపోయారు.

తరవాత నేను నా సీటులోకి వచ్చి కూర్చున్నాను.

* * *

తరువాత రెండు రోజులు గడిచాయి

ఎంత ఆలోచించినా నాకు అందులో తప్పు కనిపించటం లేదు. పైగా ఔదార్యమే కనిపిస్తోంది. ఐనా ఎందుకో పూరిగా మనసు అంగీకరించటం లేదు. అతడి భార్య బతికి ఉందనా?

ఇంకో యోగ్యుడైన వరుడు వస్తాడని నాకు ఆశ లేదు

కానీ సుధగారికి విడాకులు ఇవ్వకపోతే కేశవరావ్‌గారికి నేనేమౌతాను ?

అందరూ సుధగారినే కేశవరావ్‌గారి భార్య అంటారు.

గుళ్ళో పెళ్ళి అనుకున్నా' మెళ్ళోతాళి కట్టుకున్నా నేను లీగల్‌గా అతడి భార్యను కాను. అంటే దానిని వుంచుకోవటం అంటారు కదూ.

అతడికి భార్యని కాను కానీ, అతడికి నా మీద అన్ని హక్కులూ వుంటాయి.

అతడికి భార్య కాకుండా అతడికి ఈ దేహాన్ని అర్పించగలనా?

"ఊహూ" అంటోంది మనసు. ఎంత నచ్చచెప్పినా అది ఒప్పుకోవటం లేదు.

ఆలోచనకి మంచిదనిపించిన విషయాన్ని మనసులో తిరస్కరిస్తోంది.

* * *

మొన్న—

నేను అప్పుడే ఇంటికి వెళ్ళాను. అక్క కూడా స్కూలునుంచి ఇంటికి వచ్చింది.

అమ్మ మా ఇద్దరికీ కాఫీ ఇచ్చింది.

"ఏమిటే రావట మాలశ్యమైంది ! తమ్ముణ్ని పంపిద్దామనుకుంటున్నాను. ఏ తలనొప్పన్నా వచ్చిందో ఏమోనని." అంది అమ్మ అక్కతో.

"నాకేరోగం రాలేదులే. నువ్వు కంగారు పడి నన్ను చంపక్కర్లేదు. ఆ కనకవల్లి ఏం బాధపడిపోతోందోనని చూడటానికి హాస్పిటల్‌కి వెళ్ళాను. దానికేంరోగం ? వాళ్ళు కొవ్వెక్కిన రోగం...."

"అక్కా...." అన్నాను. కోపం వస్తే అక్కనోటికి హద్దుండదు. కసిగా మాట్లాడుతుంది.

"నువ్వుండవే. దాని మొహానికి మర్యాద వెలిగించక్కర్లేదు. మొగుణ్ని వదిలేసి వచ్చిందంటే వాడెంత చవట వెధవో. దీన్ని ఏం కాల్చుకు తిన్నాడో అనుకున్నాను. ఇది తక్కువది కాదు. దొమ్మరి సాని. ఎవడితో పోయిందో....



ఎబార్షనకి చేరిందట హాస్పటల్లో. నర్సు చెప్పింది. మొగుణ్ణి వదిలిపెట్టి వచ్చి ఇది చేస్తున్న నిర్వాకం ఇది. ప్రపంచం తగలబడిపోతోంది"

ప్రపంచం తగలబడుతున్నట్లు నాకు కనిపించటం లేదుకానీ. అక్క మాత్రం మండిపోతున్నట్లు ఆ చమటలు చెప్తున్నాయి.

"పోనీలే మధ్యలో మనకెందుకు కోపం ఎవరి పాపం వారికే బాధ" అన్నాను.

అక్క ఇంక మాట్లాడలేదు. కాఫీ తాగడం మొదలు టింది

నాకు భయం వేసింది. కేశవరావ్‌గారి సంగతి వింటే అక్క ఏమంటుంది?

అక్కకి చిన్నప్పుడే మేనరికం చేశారు. రెండేళ్ళు కాపురం చేసింది. ఏడాది అయ్యేక ఒక పిల్లాడు పుడుతూనే పోయాడు. రెండేళ్ళు గడిచాక బావకి జ్వరం వచ్చిందిట. అత్తగారింట్లో వాళ్ళు అశ్రద్ధ మనుషులుట. పత్యం చెయ్యక. జబ్బు ముదిరిపోయింది. అక్క ఇక్కడికి వచ్చేసింది. మళ్ళీ వెళ్ళలేదు. పరీక్షలు పాసయింది. స్కూల్లో టీచర్‌గా ఉద్యోగం చేస్తోంది. ఉద్యోగంలో చేరిన రెండేళ్ళకు మా చుట్టాలబ్బాయి ఒకతను అక్కని పెళ్ళి చేసుకుంటానన్నాడు.

అభ్యంతరమేవిటి? స్వతంత్రురాలు. చేసుకుంటుంది అనుకున్నాను. అక్క ఒప్పుకోలేదు. నాన్నగారు కూడా ఒప్పించటానికి ప్రయత్నించారు.

"నాకు ఎంగిలి బతుకు వద్దు" అంది.

"శాంతమ్మ గుర్తు వస్తోందే" అంది నాతో.

మా చిన్నప్పుడు.... అప్పుడు మనుషులింకా ఇంత మారలేదు. ఆడపల్లలు ఎక్కువమంది చదుకునేవాళు కారు. మమ్మల్ని నాన్న ప్రోత్సహించి పంపేవారు స్కూలుకి. మా ఇంటి ఎదురుగుండా ఒకాయన ఉండేవాడు. పొడుగ్గా ఉంటాడని గడకర్ర అనేవాళ్ళం. ఆయనకి ఏం ఉద్యోగమో, పేరేమిటో కూడా మాకు తెలియదు. ఆ గడకర్రకి నలుగురు కొడుకులుండేవారు. భార్య ఎప్పుడు పోయిందో తెలీదు. వంట చేసుకునేవాళ్ళు పిల్లలే. స్కూలికి వెళ్ళేవాళ్ళు. ఒకసారి ఆయన ఊరికి వెళ్ళి వచ్చాడు. రెండు రోజులదాకా తలుపులు తియ్యలేదు. మూడో రోజు ఒక ఆడమనిషి తిరుగుతుండటం మా కళ్ళపడింది. ఆ మధ్యాహ్నమే పక్కింటి రంగమ్మత్తయ్య మా యింటికి వచ్చేసింది.

"చూశావా వొదినా ఆ సూర్యారావు ఎంత పని చేశాడో. మొన్న వాళ్ళ కుర్రాడిని అడిగితే వంటావిడ అన్నాడు. మా ఇంటికి పంపు నీళ్ళకి వచ్చింది....."నన్ను పెళ్ళి చేసుకున్నారు" అంది నవ్వుతూ. దానికి పెళ్ళేవిటీ ముప్ఫై ఏళ్ళుంటాయి. పోనీలే పెళ్ళి చేసుకున్నాడు గదా అనుకున్నాను. ఇవేళ రామం పిన్ని వచ్చి చెప్పింది. దాని పేరు శాంతమ్మటలే. దానికి ఇదివరకే మొగుడుపోయాడుట. ఎంతెంతగుండెలో చూడు. సిగ్గూ, బిడియం లేవు...." అంది.

పిలలం చాలామందిమి అక్కడ వున్నాం. ఆ సంగతులన్నీ ఆశ్చర్యపడుతూ విన్నాం ఎన్నో సంగతులు అర్థమైపోయాయి. శాంతమ్మ మొగుడు పోయాడు. ఆవిడకి సిగ్గూ, బిడియంలేవు గడకర్ర ఆవిడకి నిజంగా మొగుడుకాదు.

వాళ్ళింటికి అమ్మావాళ్ళెవరూ వెళ్ళేవారు కారు. మాకు ఆంక్షపెట్టారు పిలిచినా వెళ్ళకూడదని. పేరంటంవస్తే అందరిళ్ళూ వరసగా పిలిచి ఆ ఒక్క ఇల్లూ వదిలేసే

## గాథావళి :

# భారత ప్రభుత్వంపై నిషేధం

ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్న ప్రఖ్యాత భారతీయ రచయిత నీరద్‌చౌధురి - యాభై ఏళ్ళ వయసు వచ్చేవరకూ దాదాపు అజ్ఞాత వ్యక్తిగానే వుండిపోయాడు "అజ్ఞాత భారతీయుని ఆత్మకథ" (The Autobiography of an Unknown Indian) అనే గ్రంథాన్ని అనేకమంది ప్రచురణకర్తలు తిరగ్గొట్టిన తరువాత మాక్మిలన్ కంపెనీవారు అచ్చువేశారు. నీరద్ చౌదరి




హఠాత్తుగా ప్రఖ్యాతుడయిపోయాడు. ఆంగ్లేయుల మానసపుత్రుడనీ, హిందువులను ద్వేషిస్తాడనీ ఆయనపై వల్లమాలిన విమర్శ వచ్చిపడింది. భారత ప్రభుత్వం ఆయన రచనలను నిషేధించింది. ప్రభుత్వ సహాయం పొందుతున్న పత్రికలకూ, ఆకాశవాణి కేంద్రాలకూ నీరద్‌చౌదరి రచనలు ప్రచురించవద్దనీ, ప్రసారం చెయ్యవద్దనీ తాఖీదులు పంపింది.

కొన్నాళ్ళ తరువాత :

అప్పటి ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి కుష్వంత్ సింగ్‌ను పిలిపించి- (కుష్వంత్ సింగ్ అప్పటికి కేంద్ర సచివాలయంలో పని చేస్తున్నాడు) బెంగాలీ కాందిశీకుల గురించి నీరద్‌బాబుని వ్యాసాలు రాయమని అడగమన్నాడు. అతనిపై గల నిషేధాన్ని కూడా తొలగించేలా చూడగలనని టి. టి. కే. చెప్పాడు. చాలా సంతోషంగా నీరద బాబును కలుసుకుని కుష్వంత్ సింగ్ ఈ విషయం చెప్పాడు. "మీపైగల నిషేధం తొలగిస్తారు. ఒక ఖాళీ చెక్కు కూడా యిస్తామన్నారు" అని చెప్పాడు.

ఈ మాటలు విని తన కుర్చీలో మౌనంగా వెనక్కి చేరబడి కూర్చున్నాడు నీరద్‌చౌదరి. రెండు నిముషాల తరువాత చాలా మెల్లిగా, మృదువుగా-

"అయితే భారత ప్రభుత్వం నాపై నిషేధం తొలగించడానికి నిరయించిందన్నమాట?" అన్నాడు.

అవునని మళ్ళా చెప్పాడు కుష్వంత్ సింగ్.

"కాని నేను మాత్రం భారత ప్రభుత్వంపై నా నిషేధాన్ని తొలగించదలుచుకోలేదు-" మారుమాట లేకుండా లేచి. తన టోపీ తీసుకుని గబగబా బయటికి వెళ్ళిపోయాడు చౌధురి.

— Kush want Singh's India Pearl ఆధారంగా

— మానేపల్లి

WHEN NATURE FAILS

మరింత ఎత్తు, పొడుగు కాగలరు

H New Super eight 2 నుండి 8 అం. వరకు పూచీ. (For Super Heightness)

మీరూ పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popu-lar people I phail (20 T A B. S') Rs.7-50 advance By M.O. 3 Phails (60 Tabs. Rs. 15/- money order by advance.

M/s London Commercial Coy
Beat No 1, House No 3883 X
Ambalacantt—133001 N. I)
Correspond in English(AJW/12/78)

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

Samaj Kalyan (R. L. 78)
(P.o) Katri Sarai (Gaya)

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

REGD.

వాదండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన బాధతో కూడిన లేక ఆగిపోయినబహిష్టకు

SEALED PACKING 10 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21

హారు మేముకూడా బొమ్మలు పెట్టుకుంటే పిలిచేవాళ్ళంకాదు. ఆ ఏ డ ఏదో మరి. రెండోపెళ్ళి చేసుకుంటే మాత్రం అది పెళ్ళవుతుందా!

ఆవిడకూడా రంగమ్మత్తయ్య ఇంటికి నీళ్ళకి వెళ్ళటం మానేసింది. వీధి పంపు దగ్గర పని మనిషి తెచ్చిపెట్టేది.. తరవాత వాళ్ళు ఆ ఇంట్లోంచి వెళ్ళిపోయారు.

ఆ శాంతమ్మ అక్కకి ఇప్పుడు గుర్తు వచ్చింది.

నాకు భయం వేసింది. అక్క తను తప్పు చెయ్యదు. ఎవరేనా చేస్తే క్షమించదు. కానీ ఏది తప్పు? కేశవరావ్‌గారిని స్వీకరించటం తప్పనిపించటం లేదు నాకు. ఏమిటది? నేను మారిపోతున్నానా? మా ఇంట్లో అందర్లోకీ చెడబుట్టానా?

* * *

మేము నలుగురం అమ్మాయిలం, ఇద్దరు అబ్బాయిలు మా తలిదండ్రులకి. నేను బి. ఎ. పాసయ్యాను. తరవాత ఏడాదికి ఉద్యోగం దొరికింది బ్యాంక్‌లో. అరుణ నా తరవాతది. బి. ఎ. చదువుతోంది. అన్నయ్య కాలేజీలో లెక్చరర్‌గా చేరాడు అప్పుడే. నాకు సంబంధాలు వసుండేవి, పోతుండేవి. ఇంకో రెండు వేలివ్వటానికి మేము సిద్ధపడితేనా పెళ్ళిజరిగిఉండేదేమో. మాకు సంబంధం నచ్చిందనుకుంటే నాలుగు వేలు చాలవనేవారు. నాలుగు వేలు కట్నం ఒప్పుకున్న సంబంధాలు మాకు నచ్చేవి కావు. పెళ్ళికొడుక్కి చదువులేకపోవటం. చిన్న ఉద్యోగం, అంద వికారంగా ఉండటం.... అదే వరసగా నా పెళ్ళి ప్రయత్నాలు జరుగుతుండేవి.

అప్పుడు ఒకరోజు సాయంత్రం నాన్న దగ్గరికి ఒక పెద్దమనిషి వచ్చాడు.

ఆయన్ని కూర్చోమని కాఫీ పంపించమని లోపలికి కబురుచేశారు నాన్న.

"మీ అబ్బాయి మురళి మా అమ్మాయికి ట్యూషన్ చెప్తున్నాడు." అన్నాడు ఆయన.

"ఔనుట" అన్నారు నాన్న.

"పిల్లలు తెలిసో తెలియకో పొరపాట్లు చేస్తారు. పెద్దవాళ్ళు క్షమించాలి, సరిదిద్దాలి. వాళ్ళు ప్రేమించుకున్నారు. మీ అబ్బాయికి మా అమ్మాయిని చేసుకోమని అడగటానికి వచ్చాను" అన్నాడాయన.

"చూద్దాం లెండి. పెళ్ళి అంటే ఆలోచించుకోవాలికదా. మా అబ్బాయికి ఇంకా సంబంధాలు వస్తున్నాయి" అన్నారు నాన్న మర్యాదగా.

"అట్లాగ చూద్దాం లెండి అంటే కుదరదు. వాళ్ళు ప్రేమించుకున్నారని చెప్పాను కదండీ. మా అమ్మాయికి మూడవ నెల. డాక్టర్ చెప్పింది."

తలుపు చాటుగా నుంచుని వింటున్నాం. నేనూ అరుణా. నాకు కాళ్ళలోంచి వణుకు వచ్చింది. నాన్న మొహం అట్లాగ వివర్ణమవటం ఎప్పుడూ చూడలేదు. నాన్న ఒక్క సారి ముందుకు వంగి.

"పిల్లలకి తెలీదు. పెదలు మీరేం చేస్తున్నారు ఆడపిల్లల్ని అట్లాగేనా పెంచటం. ఈ ఇంటికి కోడలుగా వచ్చే పిల్ల పవిత్రంగా రావాలి. పెళ్ళి కాకుండానే తొందరపడే పిల్ల ఈ ఇంటికి కోడలు కాలేదు. వెళ్ళండి" అన్నారు నాన్న.

ఆయన బెదరలేదు.

"మీరూ ఆడపిల్లలు గలవాళ్ళు. ఆలోచించండి నిదానంగా ఆలోచించి పెళ్ళికి ఒప్పుకోండి. అందరికీ మంచిది" అన్నాడు.

"మా పిల్లల సంగతి మీకనవసరం. పొరపాట్లు చేసి ఇంకొకరి కాళ్ళు పట్టుకోవలసిన స్థితి వాళ్ళకి ఎప్పుడూ రాదు. వెళ్ళండి." అన్నారు నాన్న మళ్ళీ.

"నేనూ ఎవరి కాళ్ళూ పట్టుకోడానికి రాలేదు. మర్యాదగా చెప్పి వెడదామని వచ్చాను" అని విచిత్రంగా, మూతివంకరయ్యేట్టు ఒక నవ్వు నవి, వెళ్ళిపోయాడాయన. ఆయన అటు వెళ్ళాక అక్కయ్య ఇటు గదిలోంచి హాల్లోకి, వీధిలోంచి అన్నయ్య లోపలికీ ఒక్కసారే వచ్చారు.

"నాన్నా పెళ్ళికొడుకు వచ్చాడు. ఏమయ్యా ఏకంగా కొడుకు బారసాలపీటల మీదే పెళ్ళానికి తాళికూడా కడదామనుకున్నావా?" అంది అక్క ఎగతాళిగా

అన్నయ్య వంచిన తల యెత్తలేదు. నాన్న తలమీద చేతులు తీసేసి.

"ఏంరా, ఆ కాశీపతిగారు వచ్చివెళ్ళారు వాళ్ళమ్మాయిని ప్రేమించావుట. పెళ్ళి అంటున్నారు. ఏమిటిదంతా.... ఇంత తెలివి తక్కువ వాడివనుకోలేదు...." అన్నారు.

అన్నయ నాన్నవేపు ఒకసారి చురుకుగా చూశాడు.

"పోనీ నీకంత తొందరగా ఉంటే ముందే చెప్పకపోయావా" నాన్నా పెళ్ళి చేసుకుంటా'నని, ఇద్దరు చెల్లెళ్ళు పెళ్ళికి ఎదిగి ఇంట్లో ఉన్నారు. నీకు ఇట్లాంటి దౌర్భాగ్యపు బుద్ధి ఎట్లా పుటింది? ఇంకొకళ్ళు వేలెత్తి చూపించాల్సిన కర్మ నీకేం వచ్చింది! ఏదో ట్యూషన్ చెప్తున్నావనుకుంటున్నాంకానీ, పిల్లల్ని కంటం మొదలు పెట్టావని మాకు తెలీదు.

"ఇదొకటేనా? ఇంకా వున్నాయా కేసులు!" అంది అక్కయ్య గట్టిగా కేకలు వేస్తూ.

"ఏదేమైనా అనండి. నేను మాలతిని పెళ్ళి చేసుకుంటాను" అన్నాడు అన్నయ్య

"ఎట్లా చేసుకుంటావు! పెళ్ళి కాకుండానే.... నీకు సిగ్గులేదేమో. కానీ అటువంటి పిల్ల కోడలుగా రావటానికి వస్తే నేను ఒప్పుకోను" అన్నారు నాన్న.

"పోనిలె నాన్నా. ఆయిన విలువలురావు వీడు మాత్రం చేసిందేమిటి? వీడి ప్రోత్సాహం లేకపోతే ఆ పిల్లేం చేస్తుంది? పెళ్ళి చేసుకోనీ- ప్రేమించుకున్నారులే. మన ఆటంకాలేమీ లేకుండా హాయిగా వుంటారు. వేరే కాపురం పెట్టనును. ఆ పిల్ల ఊపురు మనకెందుకు? ఆ పిల్ల గాలి మనకెందుకూ!" అంది.

అది నాన్నకి నచ్చింది కానీ అన్నయ్య వేరే వెళ్ళిపోవటం అమ్మకి ఇష్టంలేదు.

"ఆ వాడిమీద ఎగురుతారు ఆ పిల్ల ఏం వేషాలు వేసిందో వీడు లొంగిపోయాడు. ఆ మాటకివస్తే మీ నాన్నగారు మాత్రం."

అక్క అమ్మమాటకి అడ్డు వచ్చింది.

"ఇట్లాగే చేశారా? నీలాంటి ఆడవాళ్ళు అట్లా ఊరుకోబట్టే మగవాళ్ళు వెధవల్లా తయారవుతున్నారు.... నాన్న అట్లా చేస్తే కాదుకూడా చెయ్యొచ్చా! తప్పు తప్పే. ఆడదానికి తప్పయింది మొగవాడికీ తప్పే. వెధవలోకం చెడిపోతోంది. మొగవాళ్ళని దిద్దాల్సిందిపోయి. మొగవాళ్ళు మళ్ళీపెళ్ళి చేసుకోవటంలేదా. వ్యభిచరించటంలేదా అని వాదిస్తూ ఈ కాలం ఆడవాళ్ళుకూడా చెడిపోతున్నారు వాళ్ళని విడిగా ఉండనీ. నీ కూతుళ్ళు తిన్నగా ఉండాలని నీకులేదా!" అంది. అమ్మ మళ్ళీ నోరెత్తలేదు.

* * *

అన్నయ్య పెళ్ళి అయిన ఏడాదికే నాన్న పోయారు. అప్పటికే అన్నయ్యకి ఒక కొడుకు. అప్పుడు అన్నయ్యభార్యనీ. పిల్లాడినీ తీసుకునివచ్చాడు. ఇక్కడే వుండిపోయాడు కర్మకాండ అంతా అయ్యాక.

"వెడతాము" అన్నాడు అన్నయ్య. అమ్మకి కళ్ళ నీళ్ళు వచ్చాయి.

"ఎక్కడికి వెడతావు. నీ శిక్ష కాలం అయిపోయింది. మీరిద్దరూ అన్యోన్యంగా నిజంగా భార్యా భర్తల్లాగా వున్నారు. ఇంక ఈ ఇంటి బాధ్యత నీది. ఇంటి మర్యాద నీది. చెల్లెళ్ళ పెళ్ళి బాధ్యత నీది" అంది అక్క.

అన్నయ్య కొడుకుని ఒక్కక్షణం వదలదు అక్క.


వదిన మొదట మేమంటే విరసనగా వుండేది.

"ఇంటి కోడలిగా తగనన్నారు. వాళ్ళ ఆడపిల్లలు చదువుకోవటం లేదా? ఉద్యోగాలు చేస్తున్నారు. మగవాళ్ళతో కబుర్లాడతారు. సినిమాలకు వెడతారు స్నేహితులతో.." అని నిందలు వేసేది.... ఎవరెవరి దగ్గరో మమ్మల్ని గురించి.

ఇక్కడికి వచ్చాక వదిన మారిపోయింది ఆశ్చర్యపడింది కూడాను.

"మీలాంటి వాళ్ళని చూడలేదండీ. అందరిలాగే మీరూ అనుకున్నాను" అంది.

అక్క స్కూల్లో మేష్టర్లందరితోటీ స్నేహంగా మాట్లాడుతుంది. స్కూలు కార్యక్రమాల్లో ప్రత్యేకంగా శ్రద్ధ తీసు


ఎలక్ట్రానిక్ వాచీలు

ఖచ్చితమైన సమయం

తేదీ, నెల, అలారం మోడల్స్

రు. 410ల నుండి

సేల్సు & సర్వీసు :

సోనోవిజన్,

ఏలూరు రోడ్, విజయవాడ-2.

SUVARNA



క్యాన్సరు విముక్తి:

నా పేరు నారాయణి. వయస్సు 29 సంవత్సరాలు. ఒక బిడ్డ తల్లిని. నాకు రెండవ సంతానోత్పత్తి సమయములో నాయొక్క గర్భాశయమునకు (CERVIX) క్యాన్సరు సోకినది. దానికి క్యాన్సరు నిపుణులు రేడియేషన్ చికిత్స ద్వారా తాత్కాలికంగా గుణము ఇచ్చిన నెలలలోనే మళ్ళీ రోగము పెరిగిపోయినది. నాయొక్క జీవితము శోచనీయంగా మారిపోయి చావుబ్రతుకుతో సతమతమవుతున్న పరిస్థితిలోకి వచ్చినది. ఈ రోగము ఊపిరితిత్తులలోకి కూడ వ్యాపించియుండెను.

ఒక దిన పత్రికలో డాక్టరు బాబురావుగారి చికిత్సచే క్యాన్సరు నుండి బాగుపడిన ఒక విజ్ఞాపకుని ప్రకటన చదివి వెంటనే నేను అక్కడికి వెళ్ళి 10 వారములు మందు తీసుకొనగా నా ఊపిరితిత్తులలో ఉన్న ఆయాసము గర్భాశయములో ఉన్నపుండు నయమైనట్లు క్యాన్సరు నిపుణులు కనుగొని చాలా ఆశ్చర్య పడ్డారు. నాకు పూర్తిగా క్యాన్సరు నయమైనట్లు తెలిపిరి నేను డాక్టరు బాబురావు గారికి జన్మజన్మలకు ఋణపడి ఉన్నాను. భగవంతుడు డాక్టరు గారికి దీర్ఘాయురారోగ్యంతో వర్ధిల్లునట్లు ప్రసాదించుగాక. ఇటువంటి 'భయంకర రోగానికి డాక్టరు బాబురావుగారిచేత తయారైన ఆయుర్వేద ఔషధము ఎదురించే శక్తి ఉన్నదని నాయొక్క అనుభవ పూర్వకముగా హామీ ఇచ్చుచున్నాను.

ఇట్లు :

శ్రీమతి నారాయణి. 19. సాలాయి ముదలియార్ వీధి.

పి. టి. రాజన్‌రోడ్. మధురై (తమిళ్‌నాడు)

డాక్టరుగారి అడ్రసు :

డా. ఎం బాబూరావు. ఇంటి నెం. 1-1-271/3. చిక్కడపల్లి. హైదరాబాద్ 20

సంప్రదింపు రోజులు :

ప్రతి గురువారము. శుక్రవారము మద్రాసులో ప్రతి శనివారము. ఆదివారము

C/o హోటల్ మధారా, ఉస్మాన్‌రోడ్, టి. నగర్ మద్రాస్-17.

## అమృత గుటకలు

ఈ పేరు మొదటిసారి విన్నప్పుడు ఎవరికయినా నవ్వు రాకమానదు. పేరు ఎంత ఆడంబరంగా వుందో పిండివంట అంత సులువైనవి.

కావలసిన పదార్థాలు : ఒక కప్పు బియ్యానికి రెండు కప్పులు పాలు, ఒకటిన్నర కప్పుల చక్కెర, ఒక కప్పు నెయ్యి, తగినన్ని ఏలకులు, పది సీమ బాదంపప్పులు, కొంచెం కుంకుమ పువ్వు.

బియ్యం ఒక గంటసేపు నీళ్ళలో నానవేసి ఆపైన మెత్తగా కాటుక మాదిరిగా రుబ్బుకోవాలి. మరీ పల్చగా వుండకూడదు. సీమబాదం పప్పు ఒక పావుగంట నీళ్ళలో నానవేసి పైతోలు తీసి, సన్నగా చీలికలు మాదిరి తరుక్కోవాలి. తరుక్కున్న సీమ బాదం పప్పుల్ని దోరగా నేతిలో వేయించుకోవాలి.

రుబ్బిన బియ్యప్పిండి, పాలు, చక్కెర కలిపి సన్నని సెగమీద వుంచి గరిటతో తిప్పుతూండాలి. అడుగంటకుండా నెయ్యివేస్తూ వుండలు కట్టకుండా తిప్పుతూ, గట్టిపడేనాకా వుంచి దించాలి. దించేముందు ఏలకు పొడి, కుంకుమ పువ్వు పాలల్లో కలిపివేసి కలియబెట్టి కిందకు దించి ఒక పళ్ళానికి నెయ్యిరాసి ఆ పళ్ళెంలోకి దిమ్మరించుకోవాలి. చేతికి కొంచెం నెయ్యిరాసుకుని సమంగా పిండిని సర్ది పైన సీమబాదం ముక్కలు పోసుకోవచ్చు. ఈ పిండివంట చాలా రుచిగా వుండడమేగాక చలవ చేస్తుంది కూడా.

—ఎమ్ అరుణ కుమారి

కుంటుంది. అందుకని వాళ్ళంతా ఇంటికి వస్తూ ఉంటారు సలహాలకి సాయానికి. పది పాతిక డబ్బు కూడా సాయం చేస్తుంటుంది అక్క. మేము గొప్పవాళ్ళం కాకపోయినా మా అవసరాలు లోటు లేకుండా తీరిపోతున్నాయి నేనూ, అక్కా ఉద్యోగం చెయ్యటం వలన. అక్క స్కూలేగాక సాహిత్య సమితులకి కూడా వెడుతుంది. అప్పుడప్పుడు మాట్లాడుతుంది మీటింగుల్లో.

వదిన మాటలకి నవ్వింది.

“కలిసి కబుర్లు చెప్పుకోవటం, సాయం చేసుకోవటం, సానుభూతి చూపించటం స్నేహం అంటారు. తహతహలాడటం, ఆశలు పెట్టుకోడం, నిరాశపడటం ప్రేమ అంటారు. రెండిటికీ తేడా ఉందమ్మాయ్. మీ మావగారి గురించి నీకు తెలీదు. ఆయనకి ఆడపిల్లలు చదువుకోవటం, ధైర్యంగా బతకటం చాలా ఇష్టం. కానీ అపవిత్రపు పనులు, తెలివితక్కువ ఆలోచనలూ, తొందరపాటు నిర్ణయాలు ఆయన క్షమించరు.” అంది.

వదిన మొహం చిన్నబోయింది కానీ, అప్పటినుంచీ అక్క అంటేనూ, నేనూ, అరుణా అంటేనూ చాలా ఇష్టంగా ఉండేది.

అరుణ బి.ఎ. చదువుతుండేది. అన్నయ్య స్నేహితుడి తమ్ముడు ఒక బ్బాయి అరుణని చూసి ఇష్టపడ్డాడు. కట్నం వద్దని, పెళ్ళి చేసుకుంటాననీ అన్నాడు. అతడి తల్లిదండ్రులు కూడా ఒప్పుకున్నారు. అరుణ పరీక్షలూ, అతడి ట్రైనింగూ అయిపోతాయి. వేసంగిలో పెళ్ళి చేద్దామని నిర్ణయించారు. ఇంకా నాలుగు నెలలు వుంది. అతడు తరచూ వచ్చేవాడు. కలసి సినిమాలకి వెళ్ళేవాళ్ళం అప్పుడప్పుడు వాళ్ళిద్దరే వెళ్ళేవాళ్ళు సినిమాకో, పార్కుకో. పుట్టినరోజుకి చీరె బహుమతి కూడా ఇచ్చాడు. ఒక రోజు సినిమాకి వెడతామని వెళ్ళారు. ఎక్కడికి వెళ్ళారో సినిమా వదిలేవేళ అవకుండానే తిరిగి వచ్చింది అరుణ.

వెళ్ళేటప్పుడు ఉన్న అరుణకీ, వచ్చిన అరుణకీ పోలిక లేదు.

“సినిమాకి వెళ్ళలేదా? అట్లాగున్నావేం? రమేష్ ఏమన్నా అన్నాడా?” అనడిగింది అక్క.

“సినిమా చూడాలనిపించలేదు. ఎక్కడో తిని, కాసేపు తిరిగి వచ్చాము.” “ఏమంటాడేం.” “ఏమనటానికీ ఇంకా అధికారం ఇవ్వలేదుగా!” అంది అరుణ.

అక్క నవ్వింది.

మర్నాడు అరుణ ఇంటికి వస్తూనే తలుపు వేసుకుంది. తలుపు తీశాక.

“ఏమిటే ఆ రహస్యం” అనడిగాను.

అపొకలాగ నవ్వి, రమేష్ ఉత్తరం రాశాడు. చదువుతున్నానంది.

ఒకే ఊళ్ళోవుండి ఉత్తరాలా! ఔను. పెళ్ళి ఇంకా మూడు నెలలుంది. ఎన్నో చెప్పుకోవాలని ఉంటుంది. కలిసిన మనసులకి.... అనుకున్నాను.

రాత్రి ఒకవేళ మెలకువ వచ్చింది. అరుణ కూర్చునివుంది. నిద్రరాపటంలేదు కాబోలు.

“పడుకోవే పిచ్చిమొద్దూ” అని ఆప్యాయంగా తిట్టి నిద్రపోయాను.

నాకు అవకుండానే అరుణకి పెళ్ళి అవుతోంది. ఏ మూలో నాకు బాధలేకపోలేదు.

కానీ అది నా చెల్లెలు. దాని సంతోషం నా సంతోషం కావాలి దానికేనా పెళ్ళి అవుతోంది. సంతోషించాలి నాలాగే ఉండిపోకుండా....రమేష్ ముందుకి వచ్చాడు. నాకు అదృష్టంలేదు. కలిసిరాలేదు. అది అదృష్టవంతురాలు.

మర్నాడు నేను రోజూకంటే ఆలస్యంగా లేచాను ఐనా అరుణ ఇంకా లేవలేదు. రోజూ నాకంటే ముందు లేస్తుంది. చదువుకుంటుంది. లేపుదామని దగ్గరకి వెళ్ళాను. ఒక చేతిలో ఉత్తరం ఉంది. దిండు ఉక్కనే స్లీపింగ్ పిల్స్ సీసా ఉంది.

అరుణలో చలనం లేదు.

“అమ్మా!” అని ఒక్కకేక పెట్టాను. పత్తరం తీసుకున్నాను. అది రమేష్ అరుణకి రాశాడు. గబగబా చదివాను

“అరుణా! నిన్నెంతగానో ప్రేమించాను. నువ్వు కూడా అంతేననుకున్నాను. కానీ అది నిజం కాదు నీ తిరస్కారం నన్నెంత లోతుగా గాయపరచిందంటే నేను నా మనసు తిప్పుకోలేకుండా ఉన్నాను. సమాధానపడలేకుండా ఉన్నాను. “మనసు ఇచ్చాను కానీ, పెళ్ళి కాకుండా శరీరం ఇవ్వలేను” అన్నావు. అంటున్నప్పుడు నీ మొహంలో ఎంత గర్వం! నువ్వు నన్ను ప్రేమించలేదు అరుణా! నిన్ను నీ అహంకారాన్ని ప్రేమించి పోషించుకున్నావ్. ఎంత కోరికతో ఆ రోజు నిన్ను సమీపించాను........ నేను పొందింది ఏమిటి? ఘోరమైన అవమానం. నేను సహించలేకుండా వున్నాను. ఇవి నా చివరి మాటలు అరుణా! ఇంక మన పెళ్ళి అవదు. నిన్ను చేసుకోటానికి నా మనసు ఎదురు తిరుగుతోంది. నన్ను మరచిపోవటం నీకు కష్టం కాదు. నువ్వు చాలా నిగ్రహం కలదానివి. దేవి


దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యుంచేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్‌బోగ్ రోడ్, మద్రాసు-17

కేనా తట్టుకోగలవు. నేను బలహీనుణ్ని. నీతిలేని వాణ్ని. నీకు తగను. మనకి పెళ్ళి జరగకపోవటమే మంచిది. జరగదు.

—రమేష్

అక్క వచ్చింది. వదిన వచ్చింది. ఇరుగు పొరుగంతా వచ్చారు. అమ్మ గోడున ఏడుస్తుంటే నేనూ, అక్కా ట్రాన్సుడిపోయాము.

"మనం ముందుకీ వెళ్ళటం లేదు. వెనక్కీ వెళ్ళటం లేదు. ఒక్క చీకటి వలయంలో వెలుగు వెతుక్కుంటున్న దౌర్భాగ్యులం" అంది అక్కయ్య.

ఏది మంచి. ఏది చెడూ విమర్శించగల విచక్షణపోయింది నాకు. పెళ్ళంటే మనసు పూర్తిగా విరక్తి పెంచుకుంది.

* * *

"నా పెళ్ళి" అని చెప్పి బాల శుభలేఖ అందిస్తుంటే ఆశ్చర్యపోయాను.

బాల నాతో పనిచేస్తోంది బ్యాంకులోనే. నాకంటె చాలా చిన్నది. పాతికేళ్ళలోపు ఉంటుంది. ఐనా ఆ అమ్మాయికి ఉన్నంత చెడ్డపేరు ఇంకెవరికీ లేదు. బాయ్‌ఫ్రెండ్స్ ఉన్నారు. వాళ్ళతో సినిమాలు, హోటళ్ళే కాదు ఊళ్ళకికూడా వెళ్ళి వస్తుంది. పాప పరిహారార్థం రెండుసార్లు హాస్పిటల్‌కి వెళ్ళిందని కూడా చెప్పుకున్నారు మా బ్యాంక్‌లో వాళ్ళంతా. ఆ పిల్లకి పెళ్ళెందుకు అన్నారు ఇంక పెళ్ళికాదనుకున్నాము.

"పెళ్ళికొడుకు ఎవరు?" అనడిగాను.

"విఠల్" అంది నవ్వుతూ. అతడూ మాతోటే పనిచేస్తున్నాడు. తెలిసే చేసుకుంటున్నాడు.

బాల పెళ్ళికి వెళ్ళాము. ఆశీర్వచనాలు కానుకలూ అందజేశాము.

అప్పటినుంచి నా దృక్పథంలో మార్పు వచ్చిందని నాకే అనిపించసాగింది.

ప్రపంచం ఇట్లాగుంది! చెప్పేదొకటి చేసేది ఒకటి. చెప్పేవి శ్రీరంగనీతులు దూరేవి దొమ్మరిగుడిసెలు. ఏ నీతీ పాటించనివాళ్ళూ, ఏ విలువలకోసం పాకులాడని వాళ్ళు బాగానే ఉన్నారు. మా ఖర్మయే ఇట్లాగ కాలింది

మా అక్కచెల్లెళ్ళం అందరం జీవితం నుంచి వంచితులమయ్యాము.

మేము నమ్మిన విలువలే మా జీవితానికి ఉరితాళ్ళయ్యాయి.

కాలం మారిపోయిందని, ఇప్పుడు నీతికి విలువలేదనీ అంటుంటారు అది అబద్ధం. జీవితం కోసం విలువలు కానీ, విలువల కోసం జీవితం కాదన్నది నిజం.

భారతానికి మూలమైన స్త్రీ సత్యవతిని ఎవరూ హేళన చెయ్యలేదు.

ద్రౌపదిని ఎవరూ అపవిత్రురాలు అనలేదు.

వ్యక్తిత్వం లేని విలువలు మనిషికి ఉరితాళ్ళు. వ్యక్తిత్వమే మనిషికి గొప్ప విలువ.

మరి అరుణ మాటేమిటి?

విలువల కోసం ప్రాణాలిచ్చి తన వ్యక్తిత్వం నిలబెట్టుకుందికదా.

కానీ ఆ వ్యక్తిత్వంలో పట్టుదలే కానీ ఔదార్యం, త్యాగం లేవు.

ఐతే ప్రతి స్త్రీ పురుషుడి స్వార్థం ముందు తల వంచి ఔదార్యం ప్రకటించి, త్యాగంచేసి జీవితాన్ని బలి ఇచ్చుకోవాలా?

బాల అట్లాగ చెయ్యలేదు. అయినా జీవితంలో నష్టపోలేదు.

ఒకసారి అక్కతో ఈ పద్ధతిలో వాదించాను. అక్క ఒప్పుకోలేదు.

"నీకు మతిపోయిందే. మబ్బులు వచ్చాయని చంద్రుడు లేకుండా పోతాడా? చీకటి పడిందని సూర్యుడు రాకుండా పోతాడా! మంచి మనసు వుండి. విలువల్ని నిలబెట్టుకుని కూడా సుఖపడలేకపోవటం మన ఖర్మ. మనుషులు పూర్తిగా స్వార్థపరులు. ఇప్పుడు స్వార్థపరులది పైచెయ్యిగా గడుస్తోంది. కానీ బంగారం ఎప్పటికీ బంగారమే. మచ్చ అంటదు. గడ్డి పువ్వు గులాబీ కాలేదు" అంది.

"ఖర్మ! ఐతే ఇట్లాగే వుండిపోవాలా? మా బ్రతుకు మేం బాగుచేసుకోకూడదా? బాగుచేసుకోవటం అంటే విలువల్ని వదులు చెయ్యటమేకదూ."

నా ఆలోచనలు అక్కడ ఆగిపోయాయి. రోజులు యాంత్రికంగా గడిచిపోతున్నాయి. మళ్ళీ ఆ రోజు.... కేశవరావ్ గారితో మాట్లాడినప్పటినుంచి స్తంభించిన కాలం కదిలినట్లయింది. మళ్ళీ ఆశలూ... భయాలూ మొదలయ్యాయి.

ఎంత ఆలోచించినా కేశవరావ్‌గారి ప్రతిపాదనని ఆమోదించటంలో నాకు తప్పు కనిపించటంలేదు. పైగా త్యాగం, ఔదార్యమే ఉన్నాయనిపిస్తోంది.

ఇదే నాకు చివరి అవకాశం. జీవితాన్ని అనుభవించటానికి.

అక్క కనకవల్లిని తిట్టింది. అప్పుడు నేను కొంచెం భయపడిన మాట నిజమే. కానీ ఇప్పుడు నిర్ణయానికి వచ్చాను. ఒకరికి భయపడి, ఇంకొకరి కోసం నష్టపోదలచుకోలేదు. ఆయన అన్నట్లు పరిస్థితుల్ని అర్థం చేసుకుని ప్రవర్తించాను. కేశవరావ్‌గారిని స్వీకరించటానికి నిశ్చయించుకున్నాను చివరికి.

అనుకున్నట్లుగానే పొద్దున కేశవరావ్ గారు ఫోన్‌చేసి అడిగారు. వెంటనే నా అంగీకారం తెలిపాను. అంతే తీరా చేసి ఒప్పుకున్నాక ఆ క్షణం నుంచే అప్పటిదాకా ఊరుకున్న మనసు ఒక్కసారిగా విజృంభించి నన్ను దహించడం మొదలుపెట్టింది.

"ఒప్పుకోవలసింది కాదు" అనిపిస్తోంది.

అట్లా అనిపించినందుకు వెంటనే సిగ్గుగా వేస్తోంది.

నేను మారాననుకున్నాను మారలేదా?

నేను అక్కకీ, లోకానికీ భయపడటం లేదు.

నాకు నేనే భయపడుతున్నాను. నా మనసులో మంటలకి భయపడుతున్నాను.

ఇల్లు చేరుకున్నాను.

మా ఇంటిముందు కారు ఆగివుంది. అది మా మేనేజరుగారిది. ఆయన అప్పుడే వచ్చేశారా మాట్లాడ్డానికి? అంత తొందరా? రెండుమూడు రోజులు ఆగకూడదా? ఇప్పుడే రాకపోతేనేం? అంత మించిపోయిందేముంది.. ముప్ఫైరెండేళ్ళు వచ్చేదాకా ఆగాను.... లోపలికి వెళ్ళాను. మేనేజర్‌గారు కూర్చుని ఉన్నారు. అమ్మ ఏదో సమాధానం చెప్తోంది. నేనూ ఒక కుర్చీలో కూర్చున్నాను. అర నిముషం ఆయన నా వేపు చూస్తుండిపోయారు. "ఇప్పుడే వచ్చాను. ఆఫీసులో అడిగితే ఇప్పుడే వెళ్ళిందన్నారు. నీకు వెంటనే చెప్తే మంచిదనిపించింది. వెంటనే ఇక్కడికి వచ్చాను.... ఇట్లాగవుతుందనుకోలేదు. ఈ చెడువార్త చెప్పాల్సి వస్తుందనుకోలేదు. కేశవరావుగారు ఒక గంట క్రితం గుండె ఆగి మరణించారు. అంతా అనుకోకుండా అయిపోయింది. మధ్యాహ్నం రెండు గంటలకి...." అంటున్నారాయన.

"ఆ....నిజమేనా! పొద్దున్నే కదూ నాతో ఫోనులో మాట్లాడారు. ఇంతలోనే? ఔను. అసంభవమేముంది? నాన్న అట్లాగే పోయారుకదూ. ఆఫీసుకి వెళతానన్నారు. షర్ట్ వేసుకున్నారు. ఏమిటో ఆయాసంగా ఉన్నట్లుందన్నారు. మంచినీళ్ళు అడిగి కుర్చీలో కూర్చున్నారు. అమ్మ గ్లాసుతో వచ్చేటప్పటికే పలకటంలేదు. ప్రాణం పోయింది. నా గుండె దడదడా కొట్టుకుని ఆగిపోయింది. మళ్ళీ మామూలుగా కొట్టుకోసాగింది.

లేచి నిలబడ్డాను.

"సరే, మీరు వెళ్ళండి. కేశవరావ్ గారితో నాకేం సంబంధం లేదు. ఇంక ఏమీ మాట్లాడనవసరం లేదు." అని లోపలకి వెళ్ళిపోయాను.